

జి.వేమవరం హైస్కూల్‌ను సందర్శించిన ఆర్‌జెడి

ప్రజాశక్తి-ఐ.పోలవరం

జి.వేమవరం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో మంగళవారం రీజనల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్‌జెడి) జి.నాగమణి సందర్శించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని, తరగతులను ఆర్‌జెడి పరిశీలించారు. విద్యార్థుల వర్క్ బుక్స్ కరెక్షన్ చేయాలని, సిలబస్ సకాలంలో పూర్తి చేయాలన్నారు. బైజూస్ ట్యాబ్‌లు ఉపయోగించే విధానాన్ని పరిశీలించారు. టెన్త్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత వచ్చే విధంగా చూడాలన్నారు. ప్రతి రోజు పరీక్ష నిర్వహించాలని అన్నారు. అనం తరం ఎంపిపి పాఠశాలకు వెళ్లారు. హెచ్ ఎం సలాది వెంకటనారాయణ, ఎం.శ్రీనివాసరావు ఉన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఆర్‌జెడి

అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి - అమలాపురం

పలు అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మంగళవారం సమీక్ష నిర్వహించారు. మంగళవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల కార్యక్రమం, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, బడి బయటి పిల్లలు, 8 వ తరగతి విద్యార్థులు బైజూస్ ట్యాబ్ ల వినియోగం అంశాలు పురోగతిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇళ్ల ప్రత్యేక ఫోకస్ పెట్టాలన్నారు. లేఅవుట్ల వారీగా చేపట్టిన అభివృద్ధి కార్య క్రమాలు, గృహ నిర్మాణాల పురోగతిని ఆయన మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. ప్రస్తుత వర్కింగ్ సీజన్‌లో గృహ నిర్మాణాలను మరింత వేగవంతం చేసి స్టేజ్ కన్వర్షన్ ద్వారా యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు చేపట్టి గృహ నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో భాగంగా మధ్యాహ్నం భోజన పథకం ద్వారా బాల బాలికలకు పౌష్టికాహారం అందించి విద్యనేర్వడం పట్ల ఆసక్తిని పెంపొందించాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. ఈ నెల 21వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో రాగిజావ సరఫరాను ప్రారంభించనున్నదని, రెండు రోజులు ముందుగా ఉపాధ్యాయులు రాగిజావ తయారీ పై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. జిల్లా అంతా ఒకే నాణ్యతతో రాగిజావ సరఫరా చేయాలని ముందుగా ఉపాధ్యా యులు తయారు చేయబడిన రాగిజావ రుచిని పరిశీలించి మంచి నాణ్యతతో ఉన్నది లేనిది గమనించి తదుపరి విద్యార్థులకు సరఫరా చేయాలన్నారు. ఎనిమిదో తరగతి విద్యార్థులు బైజూస్ ట్యాబ్‌ల వినియోగంపై ఆయన సమీక్షిస్తూ ప్రతివారం ట్యాబ్‌లు ఏ మేరకు విని యోగిస్తున్నది లేనిది సాంకేతికత ఆధారంగా పరిశీలించి ఎక్కువగా వినియోగించేలా శాతం వినియోగంలోకి తెచ్చేలా ప్రోత్సహించాలన్నారు. బడి బయట పిల్లలు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయ తీ రాజ్ ఎస్.ఇ కె.చంటిబాబు, గృహ నిర్మాణ సంస్థ జిల్లా ఇంజినీర్ ఎం.బాబురావు, డిఇఒ ఎం.కమల కుమారి, డిఆర్‌డిఎ పీడీ విజశివశంకర్ ప్రసాద్ ఎడ్యుకేషనల్ మౌలిక వసతుల కల్పన డిఇ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా



పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన చర్యలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో బుధవారం నుంచి నిర్వహించనున్న ఇంటర్ పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. వివరాలు ఇవి..

మండపేట ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామని రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ అధికారి సింధు అన్నారు. మంగళవారం రామచంద్రపురం డివిజన్ పరిధిలోని 13 సెంటర్లను అధికారులతో కలిసి తనిఖీ చేశారు. పట్టణంలోని విజ్ఞాన్, ఆదిత్య జూనియర్ కళాశాలల కేంద్రాలను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ పరీక్ష రాసే విద్యార్థుల కొరకు పరీక్ష కేంద్రాలకు చేరుకునే ఆర్‌టిసి బస్సుల సదుపాయం కల్పించామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపు, తాగునీరు సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. పరీక్షలు జరిగే కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఈమె వెంట తహశీల్దార్ టిఆర్. రాజేశ్వరరావు, ఆర్ఐ గౌరీ రెవెన్యూ, సిబ్బంది ఉన్నారు. ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరాల పరీక్షలు మండపేట పట్టణంలోని 7 పరీక్షా కేంద్రాల్లో బుధవారం నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు జరగనున్నాయి. స్థానిక ఏడిదరోడ్డులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదిత్య, ఎంపిఎస్, విద్యావికాస్, విజ్ఞాన్, వైష్ణవి ఒకేషనల్ కాలేజీలలో బుధవారం మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 1741, ఒకేషనల్ విద్యార్థులు 415 మంది సెకండ్ లాంగ్వేజ్ తెలుగు, హిందీ, సాంస్కృతం పరీక్షలను రాయనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయని విద్యార్థులు హాల్ టికెట్ తో ఎనిమి దిన్నర గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఉదయం 8.45 గంటలకు పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తామని కస్టోడియన్లు ఎస్‌వి.సూర్య నారాయణ రెడ్డి, ఎన్.సురేష్ రెడ్డి లు తెలిపారు. ఇది అన్ని పరీక్షా కేంద్రాలలో ఇన్విజిలేటర్స్ తో పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. **రామచంద్రపురం** రామచంద్రపురం డివిజన్ పరిధిలోని ఇంటర్ పరీక్షలు నిర్వహించే 13 సెంటర్లను అధికారులతో కలిసి ఆర్‌డిఒ తనిఖీచేశారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి లేదన్నారు. కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ పరీక్షలకు సంబంధించి మొత్తం ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఒకే చోట రెండు సెంటర్లుగా ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. సెంటర్ ఎ నందు 322 మందికి (జనరల్ ఒకేషనల్), సెంటర్ బి నందు 311 మందికి కలిపి ఒకే రోజు 633 మంది విద్యార్థులు పరీక్షలు రాయడానికి ఏర్పాటు చేశామ న్నారు. మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులు కలిపి సుమారు 1200 మంది విద్యార్థులు రోజు విడిచి రోజు పరీక్షలు రాయనున్నారు. పరీక్షలు మొత్తం సిసి కెమెరా పర్యవేక్షణలో జరుగుతా య న్నారు. సెంటర్ ఎ,బి చీఫ్ సూపరిండెంట్లు ఎస్.కనకరాజు, కెడివి.ప్రసాద్ మీడియాకి తెలిపారు. డిఒలుగా జి.శ్రీనివాసరావు, జె. రాజబాబు వ్యవహరి ంచనున్నారు. **ఆలమూరు** కొత్తూరు సెంటర్ నందు ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని అధికారుల బృందం మంగళవారం పరిశీలించింది. ఇంటర్ పరీక్షలు జరగనున్న నేపథ్య ంలో వసతుల కల్పనపై కేంద్రాన్ని తనిఖీ చేసిన వారి లో రావులపాలెం సిఐ రజిని కుమార్, ఎస్ఐ శివ ప్రసాద్, తహశీల్దార్ ఐపీ శెట్టి, మండల విద్యాశాఖ అధికారి డి.మురళి సత్యనారాయణ తదితరులు ఉన్నా రు. వారు మాట్లాడుతూ పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున జిరాక్స్ సెంటర్లను ఉద యం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మూసి వేయాలని షాపుల యజమానులకు ఆదేశించారు.



మండపేట 'ఆదిత్య'లో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డిఒ



కొత్తూరులో పరీక్ష కేంద్రాన్ని పరిశీలనలో సిఐ తదితరులు

ధాన్యం కొనుగోలు ఏర్పాటుకు చర్యలు

ప్రజాశక్తి-అమలాపురం

రబీ సీజన్‌లో రైతులు పండించిన వరి పంటను పూర్తిస్థాయిలో ఆర్‌బికెల ద్వారా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు రాబోయే 15 రోజుల్లో చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో ఆయన చాంబర్ నందు వ్యవసాయ సహకార, వ్యవసాయ, మార్కెటింగ్ రవాణా, తూనికలు కొలతలు తదితర శాఖ అధికారులతో రబీ ధాన్యం కొనుగోలు సంబంధించి సన్నద్ధతపై జిల్లా స్థాయి సమన్వ య కమిటీ ప్రాథమిక సమావేశం జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసేందుకు అవసరమైన కార్యాచ రణ ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. రైతుల రిజిస్ట్రేషన్, రైతు భరోసా కేంద్రాలకు రైస్ మిల్లులు, వే బ్రిడ్జిలు, టెక్నికల్ సిబ్బంది, కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలింపునకు వాహనాలు ఏర్పాటు, హమాలీలు, గోనె సంచులు, బ్యాంకు గ్యారంటీలు అంశాలపై రాబోయే 15 రోజులలో సిద్ధం కావాలన్నారు. రైతుల నుంచి కనీస మద్దతు ధరకు పూర్తిస్థాయిలో ధాన్యాన్ని సేకరించే విధంగా పటిష్ట మైన చర్యలు తీసుకోవాలన్నారు. కనీస మద్దతు ధరపై విధి విధా నాలు త్వరలో వెలువడనున్నాయ న్నారు. జిల్లాలో రబీ సీజన్‌కు సంబంధించి ఏప్రిల్ మొదటి వారం లో ధాన్యం కొనుగోలు కేంద్రా లు ప్రారంభించాలన్నారు. రవాణా శాఖ ధాన్యం రవాణాకు అవసరమైన వాహ నాలను సమకూర్చాలన్నారు. కార్మిక శాఖ ధాన్యం బట్వాడా అవసరమైన హమాలీలను సమకూర్చాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ కె.తులసి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కాకి నాగేశ్వరరావు, జిల్లా పౌరసరఫరాల అధికారి ఎ.పాపారావు, జిల్లా రవాణా అధికారి అశోక్ ప్రతాప్ రావు, వ్యవసాయ మార్కెటింగ్ సహాయ సంచాలకులు కె.విశాలాక్షి, కార్మిక శాఖ సహాయ కమిషనర్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

ఉత్సాహంగా క్రీడా పోటీలు

ప్రజాశక్తి -అమలాపురం

ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ విజయవాడ వారి ఆదేశానుసారం డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 10వ తేదీ నుంచి 25వ తేదీ వరకు నిర్దేశించబడిన వివిధ క్రీడలలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా మంగళవారం సోషల్ వెల్ఫేర్ కాలేజీ గర్ల్స్ హాస్టల్ వడ్డెగూడెంలో విద్యార్థినులకు వాలీబాల్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ పోటీలను జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నిర్వహించింది. కార్యక్రమంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్య శిక్షకులు సురేష్, బాస్కెట్‌బాల్ శిక్షకులు భీమేష్, రెజ్లింగ్ శిక్షకురాలు కనకదుర్గ, సత్యనారాయణ, తైక్వాండో శిక్షకులు, కార్యాలయ సిబ్బంది కామేష్ పాల్గొన్నారు.

విద్యుత్ పనుల పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

కేశవరంలో జగనన్న కాలనీలో విద్యుత్ పనులను ఎంపిపి ఉండమట్ల శ్రీనివాసుతో కలిసి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.తిరుమలరావు మంగళవారం పరిశీలించారు. విద్యుత్ కనెక్షన్ల కోసం ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి తదితర విషయాలను వినియోగదారులకు వివరించారు. అనంతరం గ్రామంలోని వివిధ ప్రాంతాలలో లూజ్ వైర్లు, స్ట్రీట్ లైన్లు, ఉత్సవాయి చెరువు దగ్గర ధోబి గాట్ కు లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ వేసేందుకు అంచనా తదితర పనులను పరిశీలించారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపిపి వాసు ఆయనను కోరారు.



సదస్సులో పాల్గొన్న సర్పంచ్ సునీత

హెచ్ఐవిపై అవగాహన

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

బండారులంక గ్రామ సర్పంచ్ పెనుమల సునీత అధ్యక్షతన మంగళవారం గ్రామ పంచాయతీ వద్ద రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా ఎయిడ్స్ నివారణ సంస్థ వారి సలహా మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం వారు హెచ్ఐవి, ఎయిడ్స్, టిబి తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిపై అందరూ అవగాహన కలిగి ఉండాలని, హెచ్ఐవి సోకిన వ్యక్తులు ఎఆర్‌టి మందు వాడటం ద్వారా వారి జీవిత కాలాన్ని పెంచుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింకు వర్కర్ సిబ్బంది శ్రీనివాసరావు, గుమస్తా సత్యనారాయణ, ఏఎన్ఎం ఆశాలత, శ్రీవిద్య, మణిరత్నకుమారి, ఆశ వర్కర్లు, సచివాలయ వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

111 కేంద్రాల్లో టెన్త్ పరీక్షల నిర్వహణ

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో 374 ఉన్నత పాఠశాలలకు చెందిన టెన్త్ విద్యార్థుల పబ్లిక్ పరీక్షల నిర్వహణ కొరకు 111 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామనిజిల్లా రెవె న్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై సమన్వయ కమిటీ సమావేశం జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షలు కట్టుదిట్ట మైన ఏర్పాట్లు మధ్య ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా నిర్వహించాలని సమన్వయ కమిటీ సభ్యులకు సూచించారు. పబ్లిక్ పరీక్షల నిర్వహణ కొరకు 111 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. వీటిలో 60 బి క్లాసు, 51 సి క్లాసు పరీక్షా కేంద్రాలు ఉన్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 20,967 మంది విద్యా ర్థినీ విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ మూడో తేదీ నుంచి ఏప్రిల్ 18వ తేదీ వరకు పరీక్షలు ఉదయం 9:30 నుంచి 12:45 గంటల వరకు నిర్వహిస్తారన్నారు. ఆర్‌టిసి అధికారులు దూర ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం ఆయా రూట్లలో బస్ సర్వీసులు నడపాలని ఆదేశించారు. పోలీస్ శాఖ వారు ప్రశ్నాపత్రాల భద్రత, ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాలు రవాణాలో స్క్వాడ్లను నియమించి బందోబస్తు నడుమ పరీక్షా కేంద్రాలకు తరలించాలన్నారు. పరీక్షల అనంతరం జవాబు పత్రాల ను క్లోజ్డ్ వాహనంలో పోస్టల్ సూపరింటెండెంట్ వారి కస్టడీకి తరలించే ఏర్పాట్లలో విద్యాశాఖ అధికారు లకు సహకరించాలని కోరారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణ, జిరాక్స్ కేంద్రాలను పరీక్షా సమయా నికి ఒక గంట ముందుగా మూసి వేయించాలని సూచించారు. ఐదు ఫ్లయింగ్ స్క్వాడ్లు విద్యా రెవెన్యూ పోలీస్ అధికారులతో నియమిం చాలన్నారు పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్లు, ఎటువంటి ఎలక్ట్రానిక్ ఉపకారణాలు అనుమ తించరాదన్నారు. పరీక్ష సమయానికి అభ్యర్థులు ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని అన్నారు. పరీక్షా సమయమైన ఉదయం 9.30 గంటలకు ఒక నిమిషం ఆలస్యంగా వచ్చిన ఎట్టి పరిస్థితుల్లోనూ అభ్యర్థులను పరీక్ష కేంద్రాల లోపలికి అనుమతించరని స్పష్టం చేశారు. ప్రశ్నాప త్రాలు జవాబు పత్రాలు రవాణా కోసం 10 రూట్లను ఏర్పాటు చేశామని అన్నారు. తహశీల్దార్లు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించా లని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.కమల కుమారి, డిఎస్‌పి వై.మాధవరెడ్డి, డిటిఒ అశోక్ ప్రతాపరావు, డిఎంహెచ్ఒ ఎం.దుర్గారావు దొర, డిఐపిఆర్ఒ కె. లక్ష్మీనారాయణ, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకూ సాగునీరు అందించాలి

ప్రజాశక్తి-రాజోలు

ప్రతి ఎకరానికీ సాగునీరు అందించాలని ఇరిగేషన్ అధికారులను రాజోలు ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావు ఆదేశించారు. నియోజకవర్గం లో శివారు ప్రాంతాలకు సాగునీరు అందడం లేదని రైతుల ఫిర్యాదు మేరకు మంగళవారం క్షేత్రస్థాయిలో పర్యటిం చారు. అనంతరం ఇరిగేషన్ అధికారులతో మాట్లాడిన రైతుల సమస్యను పరిష్కరించారు. మెరక ప్రాంతాలకు సాగునీరందేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే వంతులవారీ విధానంలో నీరం దించే సమయానికి కంటే మరింత సమయం పెంచాలన్నారు. కార్యక్రమం లో ధవళే శ్వరం సూపరింటెండెంట్ ఇంజినీర్ ఐసి జి.శ్రీనివాసరావు, పి.గన్నవరం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఇరిగేషన్ సబ్ డివిజన్ అధికారి కె.వెంకటే శ్వరరావు, రాజోలు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఇరిగేషన్ సెక్షన్ అధికారి బి.రమేష్ బాబు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వరప్రసాదరావు

రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం

రెడ్ క్రాస్ సేవలు అభినందనీయమని అని రాజోలు ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావు అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్ సిఎస్) అధ్వర్యంలో మంగళవారం సఖినేటిపల్లి మండలం, అంతర్వేది పాలెంలో 50 మంది అగ్నికులక్షత్రియ కుటుంబాలకు డ్రై రేషన్(నిత్యావసర సరుకులు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ చేస్తున్న సేవలను అభినందించారు. కార్యక్రమం లో అల్లూరి మాధవ వర్మ, జంపన బుజ్జి రాజు, జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు, జీవితకాల సభ్యులు పాల్గొన్నారు.

వెంకన్న హుండీ లెక్కింపు

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ హుండీని మంగళవారం లెక్కించారు. 64 రోజుల్లో రూ.11,00,076 ఆదా యం వచ్చింది. కార్యక్రమంలో చైర్ పర్సన్ దూడల వెంకట విరీతాదేవి, భీమనపల్లి గ్రూపు దేవాలయాల ఇఒ కోనేటి కార్తీక. సాయిబాబు, దూడల ఫణి, ధర్మకర్తలి మండలి సభ్యులు, పాల్గొన్నారు.



హుండీ లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది తదితరులు



భూమి పూజలో పాల్గొన్న ఎంపిపి, జెడ్‌పిటిసి

రూ. 6 లక్షలతో రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణం

ప్రజాశక్తి - కొత్తపేట

మండల ప్రజా పరిషత్ నిధులు రూ.6 లక్షలతో సిసి రోడ్డు, డ్రెయిన్ నిర్మాణానికి మంగళవారం ఎంపిపి మార్గాన గంగాధర్ రావు, జెడ్‌పిటిసి సభ్యులు గూడపాటి రమాదేవి భూమి పూజ చేశారు. ఎంఎల్ఎ ఆదేశాల మేరకు స్థానిక గౌతమి నగర్ నందు రోడ్డు, డ్రెయిన్ అవసరం అని గుర్తించి సుమారు రూ.6 లక్షల మండల పరిషత్ నిధులతో కేటాయించారు. కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు ముత్యాల వీరభద్ర రావు, ఎంపిటిసి సభ్యులు రెవడి నాగలక్ష్మి, వార్డ్ సభ్యురాలు పిల్లి అనంత లక్ష్మి, బొక్కా లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ వేడుకలు

ప్రజాశక్తి - అంబాజీపేట


ఇరుసుమండ సెంటర్‌లో జనసేన నాయకులు ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కేకు కట్ చేసి 10 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన నాయకులు అక్కిశెట్టి శివ ప్రసాద్, దుర్గా ప్రసాద్ మాట్లాడారు. అనంతరం జనసేన జెండా ఊపి 'చలో మచిలీపట్నం' బస్సులో జనసైనికులు తరలి వెళ్లారు. కార్యక్రమంలో తొండవరం ఉప సర్పంచ్ దిగుమర్తి చిట్టిబాబు, మహాదాసు దొరబాబు, లక్కింశెట్టి ఈశ్వరరావు, వీరంశెట్టి దుర్గా ప్రసాద్, తిరుమనాధం కన్నా, బొరుసు రాజా,జన సైనికులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** మచిలీపట్నంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభకు మండలం నుంచి జనసైనికులు తరలి వెళ్లారు.

బంగారం, నగదు చోరీ

ప్రజాశక్తి- ఐ.పోలవరం

మురమళ్ల గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న కాళే వారి వీధిలో మంగళవారం ఇద్దరు మహిళలకు బంధువులే శీతలపానీయాలలో మత్తుమందు కలిపి ఇచ్చి మూడు కాసులు బంగారం,రూ 10 వేలు నగదు చోరీ చేశారు. కాళే మణి కమలావతి, తన ఇంటి పక్కన ఉండే మరో మహిళతో ఇంట్లోనే అపస్మారక స్థితిలో ఉండటం గుర్తించి స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మహిళలను ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి క్లూస్ టీమ్ ను రపించారు. కేసు నమోదు చేశామని ఐ.పోలవరం ఎస్ఐ సిహెచ్.రాజేష్ తెలిపారు.

కార్టూ'నిజం'



నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో పాఠశాలల్లో జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు.

అమలాపురం స్థానిక సుభాష్ చంద్రబోస్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల నందు నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్నిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం దుర్గారావు దొర, మున్సిపల్ కమిషనర్ వివిపి నాయుడు, జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిని జివి.సత్యవాణిలు ప్రారంభించారు. డిఎంహెచ్ఒ మాట్లాడుతూ రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకై సంవత్సరంలో రెండు ధపాలుగా నులిపురుగు నివారణ మాత్రలను సరఫరా చేయడం జరుగుతుందన్నారు పరిశుభ్రత ద్వారానే సగం రోగాలు మనకు సంక్రమిం చవని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** పేరూరు పిహెచ్‌సి పరిధిలోని కామనగరువు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం లో భాగంగా ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దాం అనే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ నక్కా అరుణకుమారి అధ్యక్షతన నిర్వహించారు. అమలాపురం మండల పరిషత్ అధ్యక్షురాలు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కుడిపూడి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి రాంగోపాల, ఎంపిడిఒ కెవి.ప్రసాద్, ఉప సర్పంచ్ రాజులపూడి భాస్కర్ రావు, పేరూరు ఆస్పత్రి వైద్యాధికారి ఎం.శాంతిలక్ష్మి, హెచ్ఎం, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. బండారులంక జెడ్‌పి ఉన్నత పాఠశాల, ఎంపిపి స్కూల్స్, అంగన్‌వాడీ, కృష్ణవేణి బాపూజీ పాఠశాలల్లో సుమారు 1600 ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ పిచ్చుక శాంతి ప్రభాకర్, తుల సతీష్, స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు యు.శ్రీనివాసరావు, పిజానకి రామయ్య, బి.సత్యానందం, పి.చంద్రరావు, శ్యామ్ జె ఎస్.సోమ యాజులు తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎల్.నాగార్జున ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. గొల్లవిల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో హెచ్ఎం ఎల్.రాణి ఆధ్వర్యంలో ఎంపిడిఒ కెఎస్.గౌరి కుమారి విద్యార్థులకు మాత్రలు వేశారు. **మండపేట** మండపేట పట్టణ, మండలంలోని 12 గ్రామ పంచాయతీలలో 64 ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థులకు మండపేట, ద్వారపూడి, కేశవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు స్పందన, లత, సూర్యనారాయణ రెడ్డిలు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. 24577 మంది చిన్నారులకు మాత్రల పంపిణీ లక్ష్యం కాగా 23497 మందికి మాత్రలు పంపిణీ చేసామని అన్నారు. మిగిలిన విద్యార్థులకు ఈనెల 18న పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఓ సరోజిని, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. **అంబాజీపేట** పిహెచ్‌సి ఆధ్వర్యంలో తొండవరం హైస్కూల్లో సర్పంచ్ పేరాబత్తుల రామలింగరాజు ఆల్బెండ జోల్ మాత్రలు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. కార్య క్రమంలో హెల్త్ అసిస్టెంట్ జెవిఎస్‌అర్.ప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. **ఆలమూరు** ఆరోగ్య రక్షణకు డి వార్మింగ్ తో అద్భుత ప్రయోజనాలు ఉన్నాయని డిప్యూటీ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎం.సుమలత, డాక్టర్ డి.సువర్చలా నాయుడు, డాక్టర్ పి.భవానీ శంకర్ అన్నారు. చొప్పెల్ల, పెదపల్ల పిహెచ్‌సిల ఆధ్వర్యంలో డి వార్మింగ్ డే ను విద్యార్థులతో నిర్వహించారు. కార్యక్రమంలో పిహెచ్‌సి సూపర్‌వైజర్లు ఎన్.వెంకటేశ్వర్లు, సిహెచ్.బాబి, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** నులిపురుగుల నివారణ మాత్రల ద్వారా రక్తహీనతను తగ్గించే అవకాశం ఉందని ప్రతి ఒక్కరు డి వార్మింగ్ మాత్రలు తీసుకోవాలని ఎంపిపి అంబటి భవాని అన్నారు. నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని ఆమె ద్రాక్షారామ జిల్లా పరిషత్ స్కూల్లోనూ విద్యార్థులకు స్వయంగా ఆల్బెండజోల్ మాత్రలు మిగించారు. ఈ కార్యక్రమంలో ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మండలంలో అన్ని పాఠశాలల వద్ద అల్బెండజోల్ మాత్రలను ఆరోగ్య కేంద్ర కార్యకర్తలు విద్యార్థులతో మింగించారు.



తొండవరంలో అల్బెండజోల్ మాత్రను విద్యార్థులకు వేస్తున్న సర్పంచ్, వైద్య సిబ్బంది



చిన్నారికి మాత్రలు వేస్తున్న మండపేట పట్టణ వైద్యాధికారి



ద్రాక్షారామంలో నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్న ఎంపిపి భవాని

నేరాలు ఘోరాలు

బాలికను కిడ్నాప్ చేసిన వ్యక్తిపై కేసు

ప్రజాశక్తి - గండేపల్లి

తన కుమార్తెను కిడ్నాప్ చేశాడంటూ తల్లి కోడి నాగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసినట్టు గండేపల్లి ఎస్ఐ వై గణేష్ కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గండేపల్లి వివాహితుడు వేమగిరి సత్యానందం అదే గ్రామానికి చెందిన గత కొంతకాలంగా నాగమణి రెండవ కూతురు జడ్‌పి హైస్కూల్‌లో తొమ్మిదవ తరగతి చదువుతున్న 14 ఏళ్ల బాలిక వెంటపడుతూ ఆమెను వేధించేవాడు. పలుమార్లు పెద్దలలో పెట్టినప్పటికీ అతను పెద్దల మాట కూడా లెక్కచేయకుండా ఆ అమ్మాయి వెంటపడుతూ ఆమెకు మాయ మాటలు చెప్పి ఈ నెల 7వ తేదీన ఆ అమ్మాయి స్కూలుకి వెళ్లడానికి ఆటో కోసం ఇంటి బయట వేచి ఉండగా సత్యానందం ఆమెను కిడ్నాప్ చేసి తీసుకుని వెళ్లిపోయాడని, సత్యానందమే బాలికను తీసుకువెళ్లిపోయినట్లుగా గ్రామంలో అందరికీ తెలియడంతో మరుసటి రోజున ఆమెను యతిరిగి గ్రామానికి తీసుకుని వచ్చినట్లు బాలిక తల్లి కోడి నాగమణి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గండేపల్లి ఎస్ఐ వై గణేష్ కుమార్ తెలిపారు.

పేకాటశిబిరంపై దాడి : 8 మంది అరెస్టు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మండలంలోని వేట్లపాలెంలో పేకాట శిబిరంపై దాడి చేసి ఎనిమిది మందిని అరెస్టు చేసినట్టు సామర్లకోట సిఐ కెదుర్గాప్రసాద్ తెలిపారు. తన సిబ్బందితో మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించి 8 మందిని అదుపులోకి తీసుకుని వారి నుండి రూ.20,160 స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్టు సిఐ తెలిపారు.

10 లీటర్ల సారాతో ముగ్గురి అరెస్ట్

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రత్తిపాడు ఎస్‌సిఇబీ సిబ్బంది సోమవారం తెల్లవారుజామున మండలంలోని ఒమ్మంగి గ్రామ రామాలయం వద్ద సారతో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్టు సీఐ పి.అశోక్ తెలిపారు. ప్రత్తిపాడు మండలం ఈ గోకవరానికి చెందిన పూజల సత్తిబాబు, మాడెం గణేష్‌లు బురద కోట గ్రామం నుండి తమ మోటార్ సైకిల్‌పై 10 లీటర్ల సారాను ఒమ్మంగి తరలించి రామాలయం వద్ద కొప్పన అప్పారావుకు అందజేస్తుండగా తమ సిబ్బంది వలపన్ని పట్టుకున్నార న్నారు. ముగ్గురు వ్యక్తులను మోటార్ సైకిల్‌తో సహా సారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

విద్యుత్ వైర్లు తగిలి గడ్డి ట్రాక్టర్ దగ్ధం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రతిపాడు మండలం ఒమ్మంగిలో సోమవారం హైపర్ విద్యుత్ వైర్లు తగిలి గడ్డి ట్రాక్టర్ దగ్ధమెందని బాధితుడు కరణం ఆదినారాయణ తెలిపాడు. తమ పశువుల గ్రాసం కోసం ఒమ్మంగి గ్రామంలో రూ.10 వేలకు ఎండు గడ్డి కొనుగోలు చేసి ఇమిడిశెట్టి బాబాయ్‌కి చెందిన ట్రాక్టర్‌పై తమ గ్రామం సామర్లకోట మండలం వెంకట కృష్ణ రాయపురం తరలిస్తుండగా గ్రామంలో 11 కెవి విద్యుత్ వైర్లు క్రింద నుండి ఉండడంతో తగిలి గడ్డితో పాటు ట్రాక్టర్ తొట్టి పూర్తిగా దగ్ధమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికుల సమచారంతో ప్రత్తిపాడు అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - కోటనందూరు

జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు అన్నారు. మంగళవారం తుని పట్టణంలో వి.ధర్మరాజు అధ్యక్షతన ఏపీడబ్ల్యూజేఎఫ్ తుని నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు వాతాడ నవీన్ మాట్లాడుతూ విలేకరులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, బీమా సౌకర్యాన్ని పునరుద్దించాలని, కరోనాతో మతి చెందిన విలేకరులకు పరిహారాన్ని అందజేయాలని ఇళ్ల స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని, 60 సంవత్సరాల నిండిన ప్రతి జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు, అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన ఏపీ డబ్ల్యు జే ఎఫ్ నూతన కార్యవర్గంతో నవీన్ ప్రమాణ స్వీకారం చేయించారు. లీగల్ సహాయకులుగా బోడపాటి సతీష్, గౌరవ అధ్యక్షులుగా పి. వంశీ, అధ్యక్షులుగా బోడపాటి ప్రవీణ్ చక్రవర్తి, ఉపాధ్యక్షులుగా అల్లవరపు అచ్చారావు, అన్నం శివరామకష్ణ, కోశాధికారిగా గరిసింగు సత్య వెంకట వరప్రసాద్, జాయింట్ కార్యదర్శిగా పడాల ప్రసాద్, ట్రెజరర్‌గా కె. లోవరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సిహెచ్ రామకృష్ణ తో పాటుగా పది మంది కమిటీ సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు, కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎం.లక్ష్మణ్, బోట్ల లోవరాజు, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

18 వరకూ ఆధార్ ప్రత్యేక శిబిరాలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మండలంలో అన్ని గ్రామాలలో ఈ నెల 18 వరకూ ఆధార్ ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్టు ఎంపిడిఒ శ్రీలలిత తెలిపారు. ఈ మేరకు మంగళవారం పనసపాడు, పీ వేమవరం, గ్రామాల్లో నిర్వహించామని, 15న ఉండూరు, నవర, జి.మేడపాడులలో, 16న మామిళ్ళదొడ్డి, అచ్చంపేట, పెదబ్రహ్మదేవం లోనూ, 17న ఆర్. చంద్రంపాలెం, గొంచాల, పెదబ్రహ్మదేవం లలోనూ, 18న పవర, వీకే రాయపురం వేట్లపాలెంల లోనూ ఆధార్ అప్డేటేషన్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ శ్రీలలిత చెప్పారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి

ప్రజాశక్తి - కాజులూరు

బాలిక వివాహాల నిర్మూలనకు కృషి చేస్తున్నట్లు అంగన్‌వాడీ గొల్లపాలెం సెక్టర్ సూపర్వైజర్ కెవి. రమణి కుమారి తెలిపారు. మంగళవారం అంగన్‌వాడీ గొల్లపాలెం సెక్టార్ సూపర్వైజర్‌గా బాధ్యతలు స్వీకరించిన రమణి కుమారి మాట్లాడుతూ గ్రామాలలో కొంతమంది అవగాహన లేకపో వడంతో బాలికలకు వివాహం చేస్తున్నారని వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బందితో కలిసి బాలికల తల్లిదండ్రు లకు అవగాహన కల్పించాలన్నారు.

డ్రోన్ ల ద్వారా పురుగు మందుల పిచికారీ

ప్రజాశక్తి - ఏలేశ్వరం

డ్రోన్ల ద్వారా పంట పొలాలలో పురుగు మందులు పిచికారి చేయడం ద్వారా రైతన్నలకు సమయం, సొమ్ము అవుతుందని ప్రత్తిపాడు మండల వ్యవసాయ అధికారి వై గంగాధర్ అన్నారు. డ్రోన్ ద్వారా 10 లీటర్ల పురుగు మందును పిచికారి చేసే విధానాన్ని రైతులకు ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. గ్రామంలోని అయిదుగురు రైతులు గ్రూప్‌గా ఏర్పడి 40 శాతం రాయితీపై డ్రోన్లను పొందవచ్చని, ఆసక్తి గల రైతులు వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

18 నుంచి జిల్లాలకు పది ప్రశ్నపత్రాలు

- ఏడు జిల్లాల్లో 1,59,679 విద్యార్థుల పరీక్షకు హాజరు
- 911 పరీక్షా కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు
- ఆర్‌జెడి నాగమణి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌జెడి నాగమణి

ఉభయ గోదావరి జిల్లాలో ఉన్న ఏడు జిల్లాలకు ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు సంబంధించిన ప్రశ్న పత్రాలు సంబంధిత కార్యాలయాలకు రానున్నాయని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖ అధికారి నాగమణి పేర్కొన్నారు. మంగళవారం పదవ తరగతికి సంబంధిం చిన వివరాలను ఆమె వెల్లడించారు. ఉభయగోదావరి జిల్లాలో ఏడు జిల్లాల్లోనూ 1,59,679 మంది విద్యార్థులు 911 పరీక్షా కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే సిడి పిఎస్ ఇన్చార్జిలను నియమించారని, ఈ నెల 16న సీఎస్‌డీ, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం ఏర్పాటుచేశామన్నారు. పోలీస్ స్టేషన్‌కు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న పరీక్షా కేంద్రాలలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు చేసి, ప్రశాంత వాతావరణంలో 10వ తరగతి పరీక్షలు రాశాల అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు.

రూ.55 లక్షలతో ప్రణాళిక సిద్ధం

- తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు
- ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ శ్రీనివాస్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్


ఎస్ఇ శ్రీనివాస్

వేసవిలో తాగునీటి సమస్యను అధిగమించేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా రూ.55 లక్షలతో వేసవి ప్రణాళికలు సిద్ధం చేశామని ఎస్ఈ ఎం.శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తే రెండు మండలాల్లో ఎండీఒ, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ, ఎలక్ట్రికల్ ఏఈ, ఈఒలతో మండలాల్లో ఏర్పాటు చేసిన కమిటీలు చర్చించి సమస్యను పరిష్కరిస్తాయన్నారు. మార్చి 15 నాటికి 15 చేతి పంపులకు మరమ్మతులు చేపట్టనున్నట్లు చెప్పారు. ఏప్రిల్ 15 నాటికి సమగ్ర రక్షిత నీటి పథకంలో 15 ట్యాంకులను, సింగిల్ విలేజ్లో 7 ట్యాంకులను శుభ్రం చేయనున్నట్లు చెప్పారు. తాగునీటి సమస్య ఎక్కువగా ఉండే 15 ఆవాస గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తామన్నారు. వీటికి గాను రూ.39.72 లక్షల నిధులతో తాగునీటి ఎద్దడి లేకుండా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ నిధులను ఆయా గ్రామ పంచాయతీల 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి లేక పంచాయతీ సాధారణ నిధుల నుంచి సేకరిస్తామన్నారు. మెట్ట ప్రాంతాలైన ప్రత్తిపాడు, జగ్గంపేట, తుని నియోజక వర్గాల ప్రాంతాల్లో రూ 6.84 లక్షలతో ఇప్పటికే గుర్తించిన 72 చేతి పంపులను శుభ్రం చేయించను న్నట్లు చెప్పారు. తూరంగి-1, పెదపూడి-1, మండలాల్లో పంపింగ్ ద్వారా చెరువుల నింపడానికి రూ.8.5 లక్షలు కేటాయించినట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం రూ.55.06 లక్షలతో సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామన్నారు. జిల్లాలో ప్రస్తుతం తాగునీటి సమస్య లేదని, మే నెలలో ఎండ తీవ్రతను బట్టి కొన్ని గ్రామాల్లో సమస్య ఎదురవ్వ వచ్చన్నారు. దానికి త గిన ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అవసరాన్ని బట్టి ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయిస్తామన్నారు.

కొనుగోలు చేయండి.... యజమానులు కండి...

- కోరంగిలో మహిళా మార్ట్ : డిఆర్‌డిఎ పీడీ శ్రీ రమణి

ప్రజాశక్తి - తాళ్లరేవు


మహిళా సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను తెలుసుకుంటున్న పీడీ శ్రీ రమణి

మహిళలంతా మీరు ఏర్పాటు చేసుకున్న మహిళా మార్ట్‌లో కొనుగోలు చేయడం ద్వారా యజమానులు కావాలని డిఆర్‌డిఏ పీడీ కె.శ్రీ రమణి అన్నారు. తాళ్ళరేవు మండలం కోరంగిలోని జి.ఎం.సి. బాలయోగి కళ్యాణ మండపంలో త్వరలో ఏర్పాటు చేయనున్న చేయూత మహిళా మార్టు పై మహిళా సంఘాలకు తాళ్ళరేవు ఏపీఒ కార్యాలయంలో జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. వైయస్సార్ క్రాంతి పథంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు కిరాణా షాపులు, పశువుల కొనుగోలు వంటి వ్యాపారాలకు ధీటుగా మహిళలు మరింత అభివృద్ధి చెందేలా ప్రభుత్వం చేయూత మహిళా మార్టులను ఏర్పాటు చేస్తోందన్నారు. మహిళా సంఘాల ప్రతినిధులను యజమానులుగా చేయడానికి ఈ మహిళా మార్ట్ ప్రాజెక్టు ప్రారంభిస్తోందని తెలిపారు. దీనిలో భాగంగా ప్రతి మహిళ నుంచి రూ. 200లు వాటాదనంగా స్వీకరించామని తాళ్లరేవు మండలంలో 22 వేల మంది మహిళల నుంచి రూ.44 లక్షలు మూలధనంతో ఈ మహిళా మార్టును త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వంతో ఒప్పందం కుదిరిన ప్రోక్టర్ అండ్ గాంబుల్ (పి.అండ్. జి.), హెచ్.యు.ఎల్. వంటి సంస్థలతో పాటు రిలయన్స్ సంస్థ ద్వారా ప్రత్యేక ధరలకు కిరాణా, పప్పు దినుసులు, ఇతర వస్తువులు దిగుమతి చేసి మహిళా మార్ట్‌లో సరసమైన ధరలకు విక్రయించనున్నట్లు ఆమె తెలిపారు. మహిళా మార్ట్‌లో కొనుగోలు చేసిన మహిళా సంఘాల మహిళలకు ప్రత్యేక రిబేటు ఉంటుందన్నారు. ఈ మార్ట్ లో కొనుగోలు చేయడం ద్వారా వచ్చిన లాభాలు మహిళా సంఘాలకే నేరుగా నేరుగా వస్తాయని దాని ద్వారా మహిళలే యజమానులుగా మారే అవకాశం ఉందని తెలిపారు. మండలంలోని 17 పంచాయతీల నుంచి 17 మంది మహిళలు ఈ మార్టు నిర్వహణ సభ్యులుగా ఉంటారన్నారు. వీరిలోంచి ఒక చీఫ్ ప్రమోటర్ ఎన్నిక చేసి ఆమె ద్వారా మార్ట్‌ను నిర్వహణ జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను ఆమె తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజెక్టు మేనేజర్ ఐ.బి. టి బాబురావు, వైయస్సార్ చేయూత జిల్లా ప్రాజెక్టు అధికారి విబిఆర్. రాయ్, తాళ్ళరేవు ఏపీవో సన్యాసిరావు, పలు మహిళా సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ఇంకా ఇళ్ల నిర్మాణం చేపట్టని సుమారు 25 మంది లబ్దిదారులకు సత్వరమే పనులు చేపట్టాలని ఎంపిడిఒ డి శ్రీలలిత అవగాహన కల్పించారు. మండలంలోని పవర జగనన్న లే అవుట్‌కు చెందిన ఇళ్ల నిర్మాణ లబ్దిదారులతో ఎంపిడిఒ డి శ్రీలలిత సమావేశం నిర్వహించారు. ఇప్పటికే మార్కింగ్ ఇచ్చి నిర్మాణం జరుగుతున్న ఇళ్ల నిర్మాణం తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. పెదబ్రహ్మదేవంలో నిర్వహించిన డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు శిబిరంలో సుమారు 180 మంది విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలను నిర్వహించినట్లు ఎంపిడిఒ డి శ్రీలలిత చెప్పారు.


వివాహాల నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి - కాకినాడరూరల్

మహిళా సంక్షేమం కోసం ప్రతి వివాహాన్ని తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేయిం చాలని న్యాయవాది పెండెం శ్రీదేవి సూచించారు. సర్పవరం జంక్షన్ లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వివాహం అనంతరం కొందరు భార్య, పిల్లలను వదిలి పోతూండటం, కొందరు వివాహం చేసుకుని కూడా చేసుకోలేదంటూ మోసం చేస్తూన్న నేపథ్యంలో వివాహం జరిగిన నెల రోజులలోపు వీటిని రిజిస్ట్రేషన్ చేయించాలని అన్నారు. అధికారి సీలుతో వివాహ నమోదుపత్రాన్ని అందజేస్తారని శ్రీదేవి తెలిపారు. అడబాల రత్న ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

వృద్ధుల సంక్షేమానికి అడబాల కృషి అభినందనీయం

ప్రజాశక్తి - కాకినాడరూరల్


అడబాలను సత్కరిస్తున్న హరిబాబు

సుమారు మూడు దశాబ్దాల నుంచి వృద్ధుల సంక్షేమం కోసం సామాజిక సేవా కార్యకర్త అడబాల రత్న ప్రసాద్ చేస్తున్న నిరంతర కృషి అభినందనీయమని జాతీయ వినియో గదారుల సంక్షేమ సంఘ ఉపాధ్యక్షులు చదలవాడ హరి బాబు అన్నారు. రమణ య్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాలకు సీనియర్ సిటిజన్ గుర్తింపు కార్డును హరిబాబు అందజేసి అనంతరం సత్కరిం చారు. ఈ సందర్భంగా బుద్దరాజు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా తన సొంత నిధులతో వృద్ధులకు ప్రతి ఏటా వేసవి కాలంలో పాదరక్షలు, శీతాకాలంలో దుప్పట్లు అడబాల పంపిణీ చేస్తూ, నేటి వరకు ప్రతి ఆదివారం వృద్ధులకు వైద్యులతో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తున్నారని అన్నారు మతాలకతీతంగా వారి పండుగ దినాలలో నూతన వస్త్రాలను అడబాల పంపిణీ చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాది కే. శ్రీనివాస్, హెచ్.ఎస్. రామకృష్ణ, రేలంగి బాపిరాజు, చింతపల్లి సుబ్బారావు, ఎస్. శ్రీ నగేష్, తదితరులు పాల్గొన్నారు

నేడు ప్రపంచ వినియోగదారుల హక్కుల పరిరక్షణ దినోత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ఈనెల 15 వ తేదీ సాయంత్రం ప్రపంచ వినియోగదారుల హక్కుల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహిస్తు న్నట్టు పెద్దాపురం వినియోగదారుల సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి తెలిపారు. కార్యక్రమంలో కమిషన్ న్యాయమూర్తులు చెరుకూరి రఘుపతి వసంత కుమార్, సభ్యులు చాగంటి నాగేశ్వరరావు, చెక్కా సుశీల పాల్గొంటారన్నారు.

త్రిమూర్తులు కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఆలమూరు


సాయం అందజేస్తున్న సర్పంచ్ తదితరులు

పెదపళ్లలో నిరుపేద కుటుంబానికి చెందిన గొడితి త్రిమూర్తులు రోజువారీ వ్యవసాయ పనులతో జీవనం సాగిస్తు న్నారు. వారు నివాసం ఉంటున్న ఇల్లు ఈమధ్యనే శిథిలమై కూలిపోయింది. దీంతో వారు నిలువనీడ లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారికి చిన్న గూడు నిర్మించాలనే సంకల్పంతో తోటి గ్రామస్తులు రూ.1.30 లక్షలను సేకరించి గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు చేతుల మీదుగా త్రిమూర్తులు దంపతులకు అందజేశారు. సాయం అందేందుకు కృషి చేసిన వారిలో స్థానిక సొసైటీ అధ్యక్షులు నెక్కంటి వెంకట్రాయుడు, చింతలూరు వైసిపి నాయకులు నామాల శ్రీనివాస్, దాతలు అల్లూరి సత్యనారాయణ, యన్నన బుజ్జి, బొబ్బా ఏసుబాబు, బలుసు ముత్యాలు తదితరులు ఉన్నారు. ఆపేద దంపతులు తమవంతు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు.

ఎస్‌డిజిపై సమీక్ష

ప్రజాశక్తి-పెరవలి

స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం సస్టేన్‌బుల్ డెవలప్‌మెంట్ గోల్స్(ఎస్‌డిజి) సర్వేపై ఎంపిడిఒ సింగంశెట్టి రమేష్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఇఒ హైమావతి, సిడిపిఒ శ్రీలక్ష్మి, ఎలక్ట్రికల్ ఎఇ డేవిడ్ నిచ్చల్, ఎఎస్ఒ వెంకటేష్, ఇఒపిఆర్‌డి నరసింహమూర్తి, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు పరిశీలన

ప్రజాశక్తి -దేవరపల్లి

గౌరీపట్నంలో డంపింగ్ యార్డును జిల్లా పంచాయతీ అధికారి పి.జగదాంబ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి 31 నాటికి ఇంటి పన్నులు, కుళాయి పన్నులు నూరు శాతం వసూలు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

పల్ల వెంకన్న నర్సరీని సందర్శించిన నాయుడుపేట కమిషనర్

ప్రజాశక్తి-కడియం


మొక్కను అందజేస్తున్న దృశ్యం

తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ యు.శ్రీనివాసరావు మంగళవారం కడియం పల్ల వెంకన్న నర్సరీని సందర్శించారు. నర్సరీ యాజమాన్యం పల్ల సత్యనారాయణ మూర్తి, వినయ్ ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నాయుడుపేట పట్టణ సుందరీకరణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. దానిలో భాగంగా మొక్కల ఎంపికకు వచ్చినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట మున్సిపల్ అధికారులు ఉన్నారు. ఆయనకు నర్సరీ యజమానులు మొక్కను అందించారు.

నగరంలో రోడ్ల విస్తరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం నగరంలో బుధవారం నుంచి రోడ్ల విస్తరణ పనులను ప్రారంభిస్తున్నామని, దీనికి ప్రజలు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ కె.దినేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక షెల్టన్ జంక్షన్ ప్రాంతంలో రోడ్డు విస్తరణ ప్రాంతాలను నగపాలక సంస్థ ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. కమిషనర్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ, నగరంలో రహదారుల విస్తరణ పనుల తొలిదశలో భాగంగా షెల్టన్ జంక్షన్ నుంచి తిలక్ రోడ్ వరకూ విస్తరణ పనులను చేపడుతున్నామన్నారు. నిత్యం రద్దీగా ఉండే మోరంపూడి జంక్షన్ నుంచి షెల్టన్ జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. హైవే నుంచి అధిక సంఖ్యలో వాహనాలు నగరంలోకి ప్రవేశించడం, మోరంపూడి నుంచి షెల్టర్ వరకు ఉన్న రోడ్డు రద్దీగా ఉండటం వల్ల విస్తరణ పనులకు తొలి ప్రాధాన్యత ఇచ్చామన్నారు. తొలిదశలో 80 అడుగుల మేర రోడ్డు విస్తరణ చేపట్టనున్నట్టు దినేష్ కుమార్ తెలిపారు. నగరంలో రద్దీగా ఉండే మార్గాల్లో రెండు నెలలుగా సర్వే చేశారన్నారు. దాదాపు 62 నిర్మాణాలు ఈ రోడ్డు విస్తరణలో పాక్షికంగా ప్రభావితం అవుతాయని గుర్తించినట్లు పేర్కొన్నారు.

యానాం వార్తలు

త్వరలో ఆయుష్మాన్ భారత్ బకాయిల చెల్లింపు

నిధులు కేటాయింపుపై సీఎంకు ఎంఎల్ఎ అశోక్ కృతజ్ఞతలు

ప్రజాశక్తి - యానాం


అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ అశోక్

యానాం నియోజకవర్గానికి, ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో మౌలిక సౌకర్యాల కల్పనకు నిధులు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నందుకు పుదుచ్చేరి సిఎం రంగసామికి ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్లో జిజిహెచ్‌లో అధునాతన లేబొరొటరీతో పాటు వివిధ విభాగాలను ఏర్పాటుచేస్తున్నారని ప్రకటించారని దీనికి యానాం ప్రజల తరపున ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. జిజిహెచ్ కు ఇప్పుడు ఇస్తున్నవే కాకుండా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయిం చాలని కోరారు. జిజిహెచ్‌లో ప్రత్యేక వైద్యులను నియమించు కునే నిర్ణయాలు ఏమైనా ఉన్నాయాఅని ఎంఎల్ఎ అశోక్ ప్రశ్నిం చగా దానికి సీఎం రంగసామి జవాబు ఇస్తూ ఖాళీగా ఉన్న స్పెషలిస్ట్ వైద్యుల పోస్టులను అవుట్ సోర్సింగ్ ద్వారా భర్తీ చేయనున్నట్లు, సాంకేతిక సిబ్బందిని ఈ ఏడాదికి రిక్రూట్మెంట్ ద్వారా పర్మినెంట్‌గా తీసుకోనున్నామని సమాధానమిచ్చారు. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకం ద్వారా వివిధ కార్పొరేట్ ఆసుపత్రుల్లో రోగులకు జరిగిన చికిత్సలకు సంబంధించి పెండింగ్ బిల్లులు పేరుకుపోయి ఉన్నాయని వాటికి బిల్లులు మంజూరు చేస్తారా అనిఅశోక్ ప్రశ్నించగా వాటిని త్వరతగతిన చెల్లించనున్నట్లు సమాధానమిచ్చారు.

కో-ఆపరేటివ్ సిబ్బందికి జీతాలు చెల్లించాలని వినతి

యానాం కో-ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్ లో పనిచేస్తున్న సిబ్బంది జీతాలు చెల్లించాలని మంగళవారం ఆర్ ఏ ఓ మునిస్వామిని కలిసి కో ఆపరేటివ్ స్టోర్స్ యూనియన్ సభ్యులు వినతి పత్రాన్ని అందించారు. తమకు 30 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, తామంతా అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని కో-ఆపరేటివ్ స్టోర్స్ లాభాల్లో ఉన్న తమ జీతాలు చెల్లించడం లేదని సిబ్బంది తెలిపారు. గతంలో కోఆపరేటివ్ స్టోర్స్‌లో జరిగిన అవకవతలపై చర్యలు తీసుకోవాలని ఆర్ఎఒ మునిస్వామికి తెలియజేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ పువ్వల శ్రీనివాస్,రమణ,దూళ్ళ రామకష్ణ,రెడ్డి సుబ్రమణ్యం, జాఫర్,కూనపురెడ్డి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు ఉచిత వైద్య శిబిరం

యానాం మత్స్యకారులకు మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16న ఆయుర్వేదం, హోమియోపతి డాక్టర్లతో ఒక్కరోజు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మత్స్యశాఖ అధికారి డి గొంతియ్య మంగళవారం తెలిపారు. మేరకు స్థానిక అయ్యన్న నగర్ గ్రామంలో కమ్యూనిటీ హాల్‌లోచ నిర్వహించనున్న వైద్యశిబిరంలో విష జ్వరాలు, కీళ్ల నొప్పులతో బాధపడే వారికి ఉచితంగా వైద్యం చేసి మందులు అందజేస్తున్నట్టు తెలిపారు. మత్స్యకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గొంతియ్య కోరారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామాజిక పరిశుభ్రత పాటించినప్పుడే సామాజిక ఆరోగ్యం పరిరక్షించవచ్చని ఏపీ మాస్ సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ కె.సత్యవతి అన్నారు. మంగళ వారం స్థానిక మెప్మా కార్యాలయంలో మెప్మా సీఎంఎం వెంకటలక్ష్మి అధ్యక్షతన ఆర్‌పిలకు తాగునీరు, వ్యక్తిగత పరిశుభ్రత, సామాజిక పారిశుధ్యంపై నిర్వహించిన శిక్షణా తరగ తులలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగిం చారు. ప్రతి ఇంటి నుండి 3 బుట్టల విధానం ద్వారా చెత్త సేకరణ నిర్వహిం చేలా, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా కాచి చల్లార్చిన నీటిని తాగేలా అవగాహన పెంచాలన్నారు. అనంతరం అందరితో వీటిని పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో బి చంద్రకళ, కమ్యూనిటీ ఆర్గనైజర్లు సల్మా, శ్రీదేవి, విజయ కుమారి పాల్గొన్నారు.